క్లుప్తంగా

'అర్బన్' సమస్యలపై కలెక్టర్‌కు వినతి

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కోరారు. ఈమేరకు శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతి పత్రం అందజేశారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశముందని, డ్రెయినేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. జీజీహెచ్‌లో సమస్యలు, పాఠశాలల్లో మరమ్మతులు, తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. అలాగే జిల్లాకేంద్రంలోని పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల కట్టడి



ధర్పల్లి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బాక్ గ్రామంలోగల ప్రధాన వీధులు, చౌరస్తాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 15 సీసీ కెమెరాలు, మైక్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శుక్రవారం వాటిని ఏసీపీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ద్వారా నిందితులను గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజలను అభినందించారు. సీఐ బిక్షపతి, ఎస్సైలు విక్రమ్, రమేష్, వీడీసీ చైర్మన్ శేఖర్ రెడ్డి, సభ్యులు అర్జున్ మురళి, బుచ్చన్న, మాజీ ఎంపీటీసీ గంగాధర్ పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలి



నిజామాబాద్‌నాగారం: విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని సామాజికవేత్త మాడిశెట్టి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్)నిజామాబాద్ జిల్లా కమిటీలో మాజీ విద్యార్థి సంఘ నాయకులు చేరారు. ఈసందర్భంగా వారికి అరుణ్‌కుమార్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్షపై కేంద్రం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సంజయ్ తలారే, ఉపాధ్యక్షులుగా మంగేష్ సోని ఆశీర్వాదం, కార్యదర్శిగా పెద్దిసూరి, సహాయ కార్యదర్శిగా నాగరాజు, మహేష్, గణేష్, సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారు.

కష్టపడేతత్వం అలవర్చుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ఉన్నత లక్ష్యం, అంకిత భావం, కష్టపడే తత్వం వంటి గొప్ప లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలని ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. ముబారక్‌నగర్ విజయ్ హైస్కూల్‌లో శుక్రవారం అంతర్గత క్రీడాపోటీలను ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాలను నడుపుతున్న మహిళా యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఏసీపీ రాజా వెంకటరెడ్డిని స్కూల్ యాజమాన్యం సన్మానించింది. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, అకాడమిక్ డైరెక్టర్ వసంత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపల్ విజేత ఉన్నారు.

గనుల వేలాన్ని నిలిపివేయాలి

ఖలీల్‌వాడి: కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నగరంలో వామపక్ష పార్టీల (సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ), సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పాపయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలన్నారు. నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలో నిర్వహించాలన్నారు. నాయకులు సుధాకర్, రమేష్ బాబు, ఓమయ్య, శివకుమార్, నూర్జహాన్, పెద్ది వెంకట్‌రాములు, సర్పలింగం, ముత్తన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

నగరంలో మున్సిపల్ జాయింట్ సర్వే

- రెవెన్యూ, శానిటేషన్ ఆధ్వర్యంలో..
- పక్కాగా ఆస్తిపన్నుల కోసం భవనాల కొలతల సేకరణ
- యూజర్ చార్జీలు, ట్రేడ్‌లైసెన్సులపై ఆరా
- హోటల్స్‌లో సైతం తనిఖీలు





నగరంలోని హోటల్స్, షాపింగ్‌మాల్స్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఆదేశాలతో అధికారులు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎన్నడూ లేనివిధంగా మున్సిపల్ జాయిట్ సర్వే ప్రారంభించారు. ఈమేరకు శుక్రవారం రెవెన్యూ, శానిటేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డిప్యూటి కమిషనర్ రాజేంద్రకుమార్, ఆర్వో నరేందర్, శానిటేషన్ ఎంహెచ్‌వో సాజీత్‌అలీ, రెవెన్యూ ఆర్ఐ, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్‌లు ఉద్యోగులు, సిబ్బంది అందరు కలిసి జాయిట్ సర్వే, తనిఖీలు చేశారు. హోటల్స్‌లో సైతం తనిఖీలు చేస్తూ, నిబంధనలు పాటించని వారికి జరిమానాలు వేస్తున్నారు.

కొలతలు వేసి.. లెక్కగట్టి..

నగరంలో వ్యాపార వాణిజ్య భవనాలు ఏ విధంగా నిర్మించారు. నిర్మించే సమయంలో ఎలాంటి అనుమతులు తీసుకున్నారు. ప్రస్తుతం ఏ విధంగా భవనాలు ఉపయోగిస్తున్నారని, వంటి తదితర అంశాలపై అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. ఎంత వరకు స్థలం వాడుకుంటున్నారో క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి డిప్యూటి కమిషనర్ ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు. భవనాల లోపల కొలతలు కొలిచి మరీ లెక్క కట్టి ఆస్తి పన్నులు రాబట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో భవనాల్లో కొలతలు కొలిచారు.

వ్యాపార వాణిజ్య సంస్థల్లో సైతం..

జిల్లా కేంద్రంలో ఉన్న వ్యాపార వాణిజ్య సంస్థల్లో యూజర్ చార్జీలు, ట్రేడ్‌లైసెన్సు ఫీజుల విషయంలో ఎంత మొత్తంలో చెల్లిస్తున్నారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటిస్తున్నారో తనిఖీలు చేసి మరీ తెలుసుకుంటున్నారు. నగరంలోని పెద్దపెద్ద దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. అలాగే హోటల్స్‌లో తనిఖీలు చేస్తూ హడలెత్తిస్తున్నారు. హోటల్స్‌లో నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఆదేశించారు. కొన్ని హోటల్స్‌లో ఫైన్‌లు కూడా వేశారు. నగరంలో సర్వే, తనిఖీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగుతాయని అధికారులు పేర్కొంటున్నారు.





వ్యాపార సముదాయాల్లో కొలతలు తీస్తున్న అధికారులు.. దుకాణాల్లో వస్తువులను పరిశీలిస్తున్న దృశ్యం

ఆస్తి పన్ను పెంపుకోసమే..

నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను పెంపు కోసం ప్రత్యేకంగా రెవెన్యూ, శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో జాయింట్ సర్వేకు శ్రీకారం చుట్టాం. ఇందులో భాగంగానే వ్యాపార వాణిజ్య సంస్థలో తనిఖీలు చేస్తూ కొలతలు కొలుస్తున్నాం, యూజర్ చార్జీలు, ట్రేడ్ లైసెన్స్‌లు పరిశీలిస్తున్నాం. హోటల్స్‌లో కూడా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం.

–రాజేంద్ర కుమార్, డిప్యూటీ కమిషనర్

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా అటవీశాఖ అధికారి వికాస్‌మీనా, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ
- వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం



అర్బన్ పార్క్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఫారెస్టు అధికారులు

నిజామాబాద్ రూరల్: మొక్కలు నాటే కార్యక్రమం ఒక ఉద్యమంగా చేపట్టాలని, మొక్కలు నాటడం ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అటవీశాఖ అధికారి వికాస్‌మీనా తెలిపారు. మండలంలోని సారంగపూర్ ఇందూర్ అర్బన్ పార్క్‌లో శుక్రవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో 'వన మహోత్సవం' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై, మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పర్యావరణం, మన చుట్టూ ఉన్న ప్రకృతి ఇదే మానవ మనుగడకు ఎంతో అవసరమన్నారు. చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందన్నారు. నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాలు బాగుండాలన్నా, కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం అని తెలిపారు. ఎఫ్‌డీవో సుధాకర్, ఎఫ్ఆర్‌వోలు పద్మారావు, రాధిక, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, హరీష్, మున్నా పాల్గొన్నారు.

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

ఇందల్వాయి: మండలంలోని లోలం గ్రామంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వెయ్యి ఈత మొక్కలను ఉపాధిహామీ కూలీలతో కలిసి ఎక్సైజ్ అధికారులు నాటారు. భవిష్యత్‌లో స్వచ్ఛమైన కల్లును అందించే ఉద్దేశ్యంతో భీంగల్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈత మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వేణుమాదవరావు, హెడ్‌కానిస్టేబుల్ ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి సువార్త, కానిస్టేబుల్ జగదీష్, మహేష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అధికారులు మొక్కలు నాటారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ బ్రహ్మానందం, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





లోలం గ్రామంలో ఈత మొక్కల వద్ద ఎక్సైజ్ అధికారులు.. జక్రాన్‌పల్లి మండలంలో..

ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలి



ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. నగరంలోని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్‌లో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాదరప్ప అధ్యక్షతన పెండింగ్ ప్రాజెక్టులు–జిల్లా సమగ్రాభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టు, పోచారం ప్రాజెక్టుల ఆధునికీకరణకు రానున్న బడ్జెట్‌లోనైన నిధులు కేటాయించాలన్నారు. పల్లపు వెంకటేష్, దేవేందర్‌సింగ్, లక్ష్మి, ఎల్లయ్య, మురళీకృష్ణ, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లు, జావా ఇవ్వలేం

జక్రాన్‌పల్లి: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, అల్పాహారంలో గుడ్లు, రాగి జావా ఇవ్వలేమని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి అన్నారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండీఎం కార్మికులకు బిల్లులు సకాలంలో చెల్లించాలని, గుడ్లు, గ్యాస్, సరుకులు ప్రభుత్వమే అందించాలని కోరారు. స్రవంతి, లక్ష్మి, గంగమణి, సత్యనారాయణఉన్నారు.

ఎంఈవోలను నియమించాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రతి మండలానికి ఒక ఎంఈవోను నియమించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము, మాలకొండయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఒక అధికారి అనేక మండలాలకు ఇన్‌చార్జిగా ఉండటం వల్ల విద్యారంగంలో సమస్యలు నెలకొంటున్నాయన్నారు.

నేటి చిత్రం..



మహాలక్ష్మీనగర్‌లో గుంతలమయంగా మారిన మట్టి రోడ్డు

అంతర్గత రోడ్లు అధ్వానం

నగరంలోని వినాయక్‌నగర్‌లోని మహాలక్ష్మీనగర్ కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. మట్టిరోడ్లు కావడంతో చిన్నపాటి వర్షాలకు గుంతలు ఏర్పడటంతోపాటు గుంతల్లో నీరు నిలిచి ఉంటుంది. దీంతో వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కాలనీల్లోని రోడ్లకు మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

శ్యామాప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి



నగరంలో మొక్కలు నాటుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలో శుక్రవారం బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. అమ్మ పేరుతో మొక్క నాటాలని కేంద్ర నాయకత్వం పిలుపుమేరకు మొక్కలు నాటామని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ.. బీజేపీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు ఆదివారం జిల్లాలోని 1400పైచిలుకు బూత్ కేంద్రాల్లో 20 చొప్పున అమ్మ పేరుతో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా బీజేపీ నాయకులకు మొక్కలు పంపిణీ చేశారు. నాయకులు నర్సింహారెడ్డి, పాట్కూరి తిరుపతిరెడ్డి, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, రవీందర్ రెడ్డి, పద్మారెడ్డి, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, బద్దం కిషన్ పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లు పెంచాలి



సుభాష్‌నగర్: వికలాంగులకు పింఛన్లు రూ.6వేలకు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు పింఛన్లు రూ.4వేలకు పెంచి, ఇవ్వాలని వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్‌ను ముట్టడించారు. సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు పింఛన్లు వెంటనే పెంచాలన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016 రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమల్జేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పింఛన్లు పెంచి ఇవ్వని పక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు పోశెట్టి, కనక ప్రమోద్, మానికోళ్ల గంగాధర్, మైలారం బాలు, లసింగారి భూమయ్య, రొడ్డ ప్రవీణ్ మాదిగ, భీరప్ప, సలీమ్, నవీన్, మహేష్, శీలం యాదగిరి, యమున, పద్మ ఉన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): ఎంబీఏ విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ ఆంజనేయులు తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా 'ట్రూ జెమ్ హంట్' కార్యక్రమం నిర్వహించారు. ఈవెంట్ మేనేజర్లుగా విద్యార్థినులు జాస్మిన్, శివాని, శ్వేత, చీఫ్ మెంటార్‌గా ఎంబీఏ హెచ్‌వోడీ ప్రొఫెసర్ సీహెచ్‌ఆంజనేయులు వ్యవహరించారు. ఆంజనేయులు మాట్లాడుతూ.. ఇలాంటి ఈవెంట్‌లు విద్యార్థులలో దాగిన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతాయన్నారు. అధ్యాపకులు ఖైసర్ మహమ్మద్, రాంబాబు, కిరణ్, శ్వేత, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,100	వెండి (కిలో)	93,000
22 క్యారెట్స్	67,432		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
జీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
జిర్నిసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	75	గోబిపువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	75	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	75
పుదీనా	50	75	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(తెలుగు)-12.25, 3.50, 7.15, 10.50
స్క్రీన్-2	కల్కి-2898 ఏడీ(తెలుగు) -10.30; కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)-2.00,5.30
స్క్రీన్-3	కల్కి-2898 ఏడీ(తెలుగు)-12.15; కల్కి-2898ఏడీ(3డీతెలుగు) -4.05, 07.20,10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)-11.00,2.45,6.30, 10.15
స్క్రీన్-2	డెస్పి ఎబుల్ మీ4(3డీ-తెలుగు) -11.40,2.00,4.20, 6.40; డెస్పి ఎబుల్ మీ4(3డీ- ఇంగ్లీష్)- 9.00
స్క్రీన్-3	ఎం.ఎస్.ధోని(హిందీ)-11.30,10.45; కల్కి-2898 ఏడీ(తెలుగు)-3.15,7.00
స్క్రీన్ -4	కిల్(హిందీ)-11.15,1.45, 8.00, 10.30 - ఎం.ఎస్.ధోని(హిందీ)- 4.15
దేవి	మహారాజ (తెలుగు)
నటరాజ్	కల్కి-2898 ఏడీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)

సంక్షిప్తం

ఉచిత దంత వైద్యశిబిరం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బీబీసీ హైస్కూల్‌లో శుక్రవారం లయన్స్ సహారా ఆధ్వర్యంలో మేఘన డెంటల్ కాలేజీ వారి సహకారంతో ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ ఉదయసూర్యభగవాన్, వైద్యుడు ఆదిత్య, క్లబ్ ప్రతినిధులు నరసింహారావు, ధనుంజయరెడ్డి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కులాస్‌పూర్‌లో..

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్‌లో శుక్రవారం ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వైద్యులు సంతోష్‌కుమార్, ప్రత్యూష, భూలక్ష్మీ, గంగాధర్, సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శుభోదయం మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: జాతీయ స్థాయి హకీ పోటీలకు తూంపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జెడ్పీహెచ్ఎస్ పీడీ నాగేష్ శుక్రవారం తెలిపారు. విద్యార్థులు అక్షయ, రాజశ్రీ, శ్రీజ, మనోజ్, నితిన్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో ఈ నెల 10 నుంచి 17 వరకు జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, నరహరి, మోజీరాం, శ్రీకాంత్, శ్రీనివాస్‌రావు, వీడీసీ సభ్యులు రవి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

నేడు 'నాల్సా'పై అవగాహన

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం నాల్సాపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎల్ఎస్ఏ ప్రధాన కార్యదర్శి, సీనియర్ జడ్జి పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి హైకోర్టు జడ్జి సౌజాయ్‌పాల్, శ్రీసుధ, ముఖ్యఅతిథిలుగా పంచాక్షరీ, జిల్లా ప్రధానన్యాయమూర్తి సునీతాకుంచాల, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్, బార్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యుడు రాజేందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు.

దుబాయ్‌లో మహనీయులకు ఘన నివాళి



నిజామాబాద్ రూరల్: దుబాయ్‌లోని జబీలాలీ ప్రాంతంలోని లాల్ క్యాంప్‌లో భారతదేశ మహనీయులకు తెలంగాణ గల్ఫ్‌కార్మికులు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, స్వామి వివేకానందల వర్ధంతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిల సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్మికులు పెద్ది రవికుమార్, బాల మల్లు, దశకుమార్, బాలరాజ్, గోపు రాజశేఖర్, నర్ర లక్ష్మణ్, పవన్ సాయి, కిషోర్, శరత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ప్రారంభం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగన్నాథ రథయాత్ర ఉత్సవాలను శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. నాలుగు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయలన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సుభాష్‌నగర్/ఖలీల్‌వాడి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న డిమాండ్‌చేశారు. ఈమేరకు నగరంలోని ధర్నాచౌక్‌లో శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. నెలల తరబడి వేతనాలు రావడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. జీపీ కార్మికులు, సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ప్రజాసంఘాల నాయకులు ముత్తెన్న, సుధాకర్, రాజేశ్వర్, మల్లేష్, మురళి, సాయిరెడ్డి, కార్మికులు సాయిలు, రాజేందర్, సుశీల, రమేష్, సాయిలు, లక్ష్మీ, పోసాని, చిన్నయ్య, దేవన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.